


రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# మోడీ ప్రభుత్వ అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**రంగారెడ్డి అర్బన్,జూన్ 28,ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీ బలోపేతానికి జిల్లా కార్యాలయాలే కేంద్రాలు అన్ని బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్ అన్నారు.రంగారెడ్డి రూరల్ జిల్లా బీజేపీ నూతన కార్యాలయాన్ని ఆదివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కలిసి ప్రారంభించారు.ఇదే సందర్భంగా తెలంగాణలోని మరో తొమ్మిది జిల్లా బీజేపీ కార్యాలయాలను వర్చువల్ విధానంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో నిజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ విముక్తి పొందిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడేలా బీజేపీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ సిద్ధాంతాలను,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా కార్యాలయాలు కీలక కేంద్రాలుగా పనిచేయాలని సూచించారు.కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ జిల్లా కార్యాలయాలు కేవలం భవనాలు మాత్రమే కాదని ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా పార్టీ కార్యకర్తలకు మార్గదర్శక కేంద్రాలుగా నిలవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి,ప్రతి లబ్ధిదారునికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.ప్రజల విశ్వాసాన్ని గెలుచుకొని తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించిన ఆయన,ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో బీజేపీ కీలక పాత్ర పోషించిందని,అప్పటి ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు బీజేపీ తరఫున సంపూర్ణ మద్దతు ప్రకటించి రాష్ట్ర ఆవిర్భావానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆ సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, రాష్ట్ర నాయకులు సుధాకర్ రెడ్డి, పేరాల శేఖర్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, అందెలా శ్రీరాములు యాదవ్,తోకల శ్రీనివాస్ రెడ్డి,అందే బాబయ్య,నోముల దయానంద్,మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి,అంజన్ కుమార్ గౌడ్,పోరెడ్డి నరసింహా రెడ్డి,రాష్ట్ర నాయకులు జంగయ్య యాదవ్,బక్క వేణుగోపాల్,చేవెళ్ల మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శులు దేవేందర్ రెడ్డి,నారాయణ యాదవ్,జ్ఞానేశ్వర్,కొమరయ్య,జిల్లా మీడియా కన్వీనర్ సాధ మల్లారెడ్డితో పాటు జిల్లా, మండల,డివిజన్ స్థాయి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకంగానే ఇండ్ల పంపిణీ .!

-- ఎవరి ప్రమేయం లేకుండా ర్యాండమైజేషన్ ద్వార ఎంపిక

-- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**తాండూరు, జూన్ 28, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ఎవరి ప్రమేయం లేకుండా కంప్యూటర్ రాండమైజేషన్ ద్వార 581 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆదివారం కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హౌసింగ్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో అదనపు కలెక్టర్ (ఎల్‌బి), అదనపు కలెక్టర్ రెవెన్యూ, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ నేతలు, పాత్రికేయులు, దరఖాస్తు దారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని వెల్లడించారు. తాండూరు మున్సిపల్ పరిధిలో 8,333 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా కంప్యూటర్ రాండమైజేషన్ (లాటరీ) పద్దతిలో 581మందిని ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. ఎటువంటి మానవ ప్రమేయం లేని ఆధునిక రాండమైజేషన్ పద్ధతిని జిల్లా ఇంచార్జ్ మంత్రి డి.శ్రీధర్‌బాబు ఆమోదంతో అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఎంపికైన లబ్దిదారుల జాబితాను మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంచబడుతుందని అన్నారు. ఎంపికైన లబ్దిదారుల వివరాలపై ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతారని, అనర్హులుగా తేలిన దరఖాస్తు దారుల స్థానంలో మరోసారి కంప్యూటర్ రాండమైజేషన్ ద్వార లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఆయా వార్డుకు కేటాయించిన ఇళ్ల బర్తి పూర్థి అయ్యేవరకు కొనసాగుతుందని అన్నారు. అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను విజయవంతం కావడానికి సహకరించిన తాండూరు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు జిల్లా కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో సత్తా చాటిన తాండూరు బిడ్డ

# భారత్‌కు కాంస్య పతకం సాధించిన ఎర్రా హార్షవర్ధన్



**పెద్దేముల్, జూన్ 28, ప్రభాత వార్త:** అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో భారత కీర్తి పతాకను తాండూరు ప్రాంతానికి చెందిన క్రీడాకారుడు ఎర్రా హర్షవర్ధన్ రెపరెపలాడించారు.పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్, మలేషియాలోని లంఖావి వేదికగా జరిగిన అంతర్జాతీయ సెయిలింగ్ పోటీల్లో అద్భుతమైన ప్రతిభను కనబర్చి కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నారు. చిన్నప్పటి నుండి క్రీడలపై మక్కువ పెంచుకున్న హర్షవర్ధన్, బెంగళూరులోని ఆర్మీ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీలో 9వ తరగతి నుంచే చేరి, గత ఐదేళ్లుగా కఠోర శ్రమతో సెయిలింగ్ క్రీడలో పట్టు సాధించారు. జాతీయస్థాయిలో అనేక పతకాలు సాధించి ఇండియన్ సెయిలింగ్ అథ్లెట్‌గా గుర్తింపు పొందిన ఆయన, మలేషియాలో జరిగిన ఈ అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అయితే, హర్షవర్ధన్ తండ్రి ఎర్రా చిన్న ఎల్లప్ప (యేసు) ఒక సాధారణ రైతు కావడంతో, అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొనేందుకు అవసమైన ఆర్థిక భారాన్ని భరించడం ఆయన కుటుంబానికి కష్టతరంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆర్‌బీఓఎల్ సంస్థ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, యువ క్రీడాకారుడిలోని అపారమైన ప్రతిభను గుర్తించి, మానవత్వంతో ముందుకు వచ్చారు. హర్షవర్ధన్ తనకలను సాకారం చేసుకునేందుకు అవసరమైన రూ. 1,50,000 ఆర్థిక సహాయాన్ని చెక్కురూపంలో అందించి అతడిని ప్రోత్సహించారు. తాను అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకున్న హర్షవర్ధన్, మలేషియా వేదికగా కాంస్య పతకాన్ని సాధించి తనకు సహకరించిన ఆర్‌బీఓఎల్ సంస్థపై, అలాగే తాండూరు గడ్డపై గౌరవాన్ని పెంచారు. తన విజయంపై హర్షవర్ధన్ స్పందిస్తూ.. క్రీడల పట్ల తనకున్న ఆసక్తిని గుర్తించి, క్లిష్ట సమయంలో రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహించిన ఆర్‌బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. హర్షవర్ధన్ అంతర్జాతీయ వేదికపై పతకం సాధించడం పట్ల బుయ్యని శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో అతను మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. ఈ విజయం తాండూరు నియోజకవర్గానికే గర్వకారణంగా నిలిచిందని పలువురు క్రీడాభిమానులు, గ్రామస్తులు హర్షవర్ధన్‌ను అభినందిస్తున్నారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

..పెద్దేముల్ మండలానికి

రూ. 185 కోట్లు మంజూరు

...ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కృషి మరువలేనిది

..మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు

పి. మహిపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న పి.మహిపాల్‌రెడ్డి

**పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని గ్రామీణ ప్రాంత రోడ్లకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి కృషితో మహర్ధశ పట్టబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా చేపట్టబోతున్న (హ్యామ్) ప్రాజెక్టు ద్వారా పెద్దేముల్ మండలానికి రూ. 185 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రుద్రారం పి.మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలో నియోజకవర్గంలోని రోడ్లన్ని అతుకుల బొంతగా తయారై ఎందరో ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులుగా మిగిలారని అన్నారు. దుస్థితికి చేరిన రోడ్ల పరిస్థితిని చూసి చలించిపోయిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి రోడ్ల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో సఫలీకృతులయ్యారని హర్షం వ్యక్తంచేశారు. నిత్యం ప్రజలలో ఉంటు వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటు వారిలో ఒకరిగా ఒదిగిన ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అభినందనీయులని అన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా భావించిన ఎమ్మెల్యే తాండూరు ప్రాంత అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని అన్నారు. పెద్దేముల్ మండలానికి మంజూరైన నిధులతో త్వరలో రోడ్లకు మహర్ధశ రాబోతోందని అన్నారు. తాండూరు ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్న ఎమ్మెల్యే సహకారం మరువలేనిదని అన్నారు. మండల అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరు అయ్యేలా కృషిచేసిన ఎమ్మెల్యేకు మండల ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు. మండలానికి మంజూరైన రూ. 185 కోట్లతో మారెపల్లి నుంచి మదనంతాపూర్ రొడ్డు పనులకు రూ.35 కోట్ల 71 లక్షలు, ఇందూరు, రుద్రారం, నాగులపల్లి, గోపాల్‌పూర్ మీదుగా బుద్దారం వరకు రొడ్డు పనులకు గాను రూ.41 కోట్ల 20 లక్షలు, తాండూరు నుంచి తొరుమామిడి వరకు రూ. 33 కోట్ల 14 లక్షలు, తాండూరు నుంచి పెద్దేముల్ మీదుగా కోటపల్లి వరకు రూ. 74 కోట్ల 71 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు.

# తప్పి పోయిన తమిళనాడు బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగింత

..తమిళనాడులో ట్రైన్ ఎక్కి తప్పిపోయి హైదరాబాద్‌లో దిగిన వైనం ..తమిళం తప్ప ఏ భాష రాక పోవటంతో తిరుగుతూ తూంకుంట-శామీర్‌పేట సమీపంలో రోడ్డు పక్కన కూర్చుని ఉన్న పరిస్థితి

..పోలీసులు పెట్రోలింగ్‌లో అనుమానించి వివరాలకై ట్రాన్స్‌లేటర్ ద్వారా ఆరా తీసి తండ్రికి సమాచారం ఇచ్చిన వైనం




**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త:** తమిళనాడుకు చెందిన బాలుడు తప్పి పోయి రావటంతో శామీర్‌పేట పోలీసులు గుర్తించి అతని తండ్రికి సమాచారం అందించి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఆ బాలున్ని తండ్రికి అప్పగించారు. ఆదివారం ఈ విషయాన్ని శామీర్‌పేట పోలీసులు తెలియజేశారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 26వ తేదీన అర్ధ రాత్రి దాటాక 2గంటల సమయంలో శామీర్‌పేట ఎస్ఐ జి.సోమిరెడ్డి రాత్రి పెట్రోలింగ్ చేస్తుండగా తూంకుంట-శామీర్‌పేట సమీపంలోని ఓఆర్ఆర్ రోటరి-1 వద్ద రోడ్డు పక్కన ఒక బాలుడు కూర్చుని ఉన్నట్లు, అతనిని వివరాలు అడిగే ప్రయత్నం చేయగా అతనికి తమిళం తప్ప ఎలాంటి భాష అర్థం కాకపోవటంతో ట్రాన్స్‌లేటర్‌ను పిలిపించి వివరాలు సేకరించగ అతని పేరు ఇంతియాజ్ అని, ఒక ఫోన్ నెంబరును సేకరించినట్లు తెలిపారు. అదే రాత్రి ఆ తల్లిదండ్రులకు ఫోన్ నెంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వటం జరిగిందని అన్నారు. శామీర్‌పేట సిఐ (ఎస్‌హెచ్ఓ) కె.నర్సింహ్మారెడ్డి సూచన మేరకు బాలున్ని తల్లిదండ్రులు వచ్చే వరకు శామీర్‌పేట హోంలో చేర్పించటం జరిగిందన్నారు. ఆదివారం అతని తల్లిదండ్రులు రావటంతో వారి వివరాలు తీసుకుని ఆ బాలున్ని వారికి అప్పగించినట్లు తెలిపారు. అయితే ఆ బాలుడు మూడు రోజుల క్రితం తమిళనాడులో ట్రైన్ (రైలు) ఎక్కి తప్పిపోయి హైదాబాద్ వచ్చి తమిళం తప్ప ఏ భాష అర్థం కాక తిరుగుతున్నట్లు తెలిసిందని పోలీసులు తెలిపారు. ఎట్టకేలకు శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని తూంకుంట-శామీర్‌పేట సమీప ఓఆర్ఆర్ రోటర్-1వ వద్ద పోలీసులకు అతడు కనిపించటం, వారు అతని తల్లిదండ్రులకు సమాచారం అందించి శామీర్‌పేట పోలీసులు అప్పగించటం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వారు శామీర్‌పేట పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విజయవంతంగా జాతీయ పల్స్ పోలియో



పోలియో చుక్కలు వేస్తున్న ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి

**-జిల్లాలో 1,680 కేంద్రాల ద్వారా 4.21 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు..**

**-98 శాతం లక్ష్యం పూరి**

**- మిగిలిన వారికి ఇంటింటికీ వెళ్లి టీకాలు..**

**- ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని అధికారుల పిలుపు**

**రంగారెడ్డి అర్బన్,జూన్ 28,ప్రభాతవార్త:** దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించాలనే లక్ష్యంతో నిర్వహించిన జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా సాగింది. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,680 పల్స్ పోలియో కేంద్రాల ద్వారా 0 నుంచి 5 సంవత్సరాల లోపు సుమారు 4,21,000 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి 8,210 మంది వైద్య, ఆరోగ్య సిబ్బంది సేవలందించారు.గచ్చిబౌలి జడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జోంగ్తు, ఐఏఎస్ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.సరుర్‌నగర్ నందనవనం బస్తీ దవాఖానలో అదనపు జిల్లా కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి పల్స్ పోలియో బూత్‌ను ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమీప పోలియో కేంద్రాలకు తీసుకురావాలని కోరారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి అర్హత కలిగిన చిన్నారికి పోలియో చుక్కలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటు బస్తీలు, వలస కార్మికుల కాలనీలు, నిర్మాణ ప్రాంతాలు, ఇటుక బట్టీలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు సేవలందిస్తున్నాయని చెప్పారు. ఎవరూ మిగిలిపోకుండా ఇంటింటికీ వెళ్లి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని డాక్టర్ స్వర్ణకుమారి వెల్లడించారు. ఇప్పటివరకు లక్ష్యంగా నిర్దేశించిన 0-5 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల్లో సుమారు 98 శాతం మందికి పోలియో చుక్కలు వేయడం పూర్తయ్యిందన్నారు. మిగిలిన అర్హులైన చిన్నారులకు ప్రత్యేక హౌస్‌టుహౌస్ బృందాల ద్వారా టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఒక్క చిన్నారి కూడా పోలియో టీకాకు దూరం కాకుండా అన్ని చర్యలు చేపట్టామని, తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బందికి పూర్తిస్థాయిలో సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీం భరత్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్,షాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సోనియా దర్శన్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# ఘనంగా పి.వి.నర్సింహారావు జయంతి

..నివాళులు అర్పించిన వివిధ పార్టీల నేతలు.

**బేగంపేట, జూన్ 28,ప్రభాతవార్త :** భారత రత్న భారత మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు 105వ జయంతి సందర్భంగా హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని పీ.వీ.జ్ఞాన భూమి (పీ.వీ.ఘాట్) వద్ద ఆదివారం వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఘనంగా నివాళులు అర్పించారు.కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ తో కల్సి పీ.వీ.సమాధి వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన మహానేత పీ.వీ.అని ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోతారన్నారు.దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో సమర్థవంతమైన నాయకత్వం అందించి భారత ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు.ఆయన ఆశయాలు నేటి తరానికి స్పూర్తిదాయకమని అన్నారు.

అనంతరం పీ.వీ.కి జ్ఞానభూమిలో పీసీసీ ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొన్నం ప్రభాకర్ ,అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,ఫిషరీస్ కార్పరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఇతర పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ,పీ.వీ. కుటుంబసభ్యులు పాల్గొని పీ.వీ.కి ఘనంగా నివాళులు అర్పించారు. పొన్నం మాట్లాడుతూ పీ.వీ.బహుముఖ ప్రజ్ఞాశాలి అని,దూరదృష్టి కలిగిన నేత అని కొనియాడారు.పీ.వీ.సేవలను చిరస్థాయిగా నిలిపేందుకు తెలంగాణా ప్రభుత్వం కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆయన స్పూర్తిని భావితరాలకు చేరవేస్తుందన్నారు.పీ.వీ.కి నివాళులు అర్పించిన వారిలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కే.కేశవరావు(కేకే),బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్సీ అంజిరెడ్డి,దైవజ్ఞ శర్మ,మాజీ స్పీకర్ మధుసూధనాచారి,పీ.వీ.కుటుంబ సభ్యులు ప్రభాకరరావు తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం

**విజయవంతం..97శాతం పల్స్ పోలియో పూర్తి**

**..మేడ్చల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి**

**..జిల్లాలో ప్రారంభించిన ఎమ్మెల్యేలు,పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్ఓ**

మేడ్చల్



.మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి ప్రారంభించి పిల్లలకు మార్కింగ్ వేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి దృశ్యం

**జిల్లా ప్రతినిధి, జూన్ 28,ప్రభాతవార్త:**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగిన పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం అయిందని మేడ్చల్ జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పల్స్‌పోలియో కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 97శాతం పూర్తి జరిగినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి,పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ ఆరోగ్యకేంద్రంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. అదే విధంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలోని సుభాష్‌నగర్,అల్వాల్ ఆరోగ్యకేంద్రంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో పలువురు వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో వ్యాధిని పూర్తిగ నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వారితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి ఉప్పల్, కొత్తపేట్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను సందర్శించి చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. జిల్లా వ్యాప్తంగా విజయవంతంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేశారు. . దీనికి సంబంధించి జిల్లాలోని గ్రామాల్లో, పట్టణాల్లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాల్లో ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పల్స్‌పోలియో బూత్‌ల వద్ద పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,203 పల్స్‌పోలియో కేంద్రాలకు తల్లిదండ్రులు వారి పిల్లలకు తీసుకవచ్చి పల్స్‌పోలియో చుక్కలు వేయించారు. డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి పేర్కొంటూ ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమంలో 4,99,485మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా, వీరిలో 4,87,845మంది పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసినట్లు, జిల్లా వ్యాప్తంగా 97శాతం పల్స్‌పోలియో కార్యక్రమం పూర్తి జరిగినట్లు తెలిపారు. ఈ నెల 29,30తేదీలలో మిగిలిన వారికి ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయించటం జరుగుతుందని అన్నారు. ఈ రెండు రోజుల్లోనూ జిల్లాలో 100శాతం పూర్తి కానున్నట్లు, జిల్లాలో పోలియో వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, సంబంధిత అదికారులకు, సిబ్బందికి, వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి, డిఎంఅండ్‌హెచ్ఓ సంబంధిత అధికారులకు, సిబ్బందికి స్వచ్ఛంధసంస్థల వారికి పాల్గొన్న వారందరికి డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి దన్యవాదాలు తెలియజేశారు.




మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, పాల్గొన్న తదితరుల దృశ్యం



వెంకట్రావుపేటలో చుక్కల మందు వేస్తున్న సర్పంచ్ ఇమ్మడి మహేష్

## ఘనంగా పోలియో చుక్కలు

**తలకొండపల్లి జూన్ 28, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం నాడు చిన్నారి బాలబాలికలకు పోలియో చుక్కల మందును వేశారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ లో చిన్నారి బాలబాలికలకు స్థానిక సర్పంచ్ శేఖర్ యాదవ్ పోలియో చుక్కలు వేశారు. మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి స్థానిక పాఠశాల ఆవరణంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైనారు. రాంపూర్ గ్రామంలో సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, వెల్జల్ గ్రామంలో సర్పంచ్ వాన రాశి రాములమ్మ, వెంకట్రావుపేట్ గ్రామంలో సర్పంచ్ ఇమ్మడి మహేష్, చీపునుంతల గ్రామంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ, పడమటి తండా గ్రామంలో సర్పంచ్ వడ్త్యావత్ శంకర్, వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ బురుజు పుష్పమ్మ అర్జున్ రెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై పోలియో చుక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యాధికారులు స్నేహ, సైదమ్మలు మాట్లాడుతూ మండలంలో మొత్తం 47 బూతులలో 5300 మంది 05 సంవత్సరాల వయసు గల చిన్నారి బాల బాలికలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు వారు తెలిపారు. రెండు చుక్కలతో వారి జీవితంలో కొత్త వెలుగులు నిండుతాయని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు

**కోట్‌పల్లి, జూన్ 28,ప్రభాతవార్త;** పుట్టిన ఐదు సంవత్సరంలోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో వేయించాలని గ్రామ సర్పంచు బైండ్ల



మోత్కుపల్లి గ్రామంలో చిన్నారులకు పల్స్‌పోలియో వేస్తున్న గ్రామ సర్పంచు బైండ్ల అమృతమ్మ నారాయణ,

అమృతమ్మ నారాయణ అన్నారు. ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో వేశారు. ఈసందర్భంగా అమె మాట్లాడు తూ.. పోలియో రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండిపోకూడదని అమె అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచు పి, మాదవరెడ్డి, కె, చంద్రయ్య, ఎఎన్‌యం నర్సమ్మ, ఆశావర్కర్, వినోధ, రత్నమ్మ, తదితరులు ఉన్నారు,

## నిండు జీవితానికి రెండు చుక్కలు

**కేశంపేట, జూన్ 28, ప్రభాతవార్త:** పిల్లలలో అంగవైకల్య నిర్మూలన కోసం



ప్రభుత్వం చారిత్రాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండల పరిధిలో గల సర్పంచులు ప్రజా ప్రతినిధులు గ్రామాలలో ఆశా వర్కర్లు చిన్నారుల తల్లిదండ్రులు తమ చిన్నారులకు (05 సంవత్సరాల) పల్స్ పోలియో చుక్కలను వేయించి చిన్నారుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని ఆయా గ్రామాల సర్పంచులు పల్లె ఆనంద్ కుమార్, ఎదురే నాగేశ్వర్, రమేష్ యాదవ్,భాస్కర్ గౌడ్, బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, బిసా కవిత కరుణాకర్ రెడ్డి, నాగిళ్ల వెంకట్,వేణు గోపాల చారి,ఆయా గ్రామాల ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నోజిగూడలో పల్స్‌పోలియో సెంటర్‌ను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్



పోచారం డివిజన్ అన్నోజిగూడలో పల్స్‌పోలియో కేంద్రాన్ని సందర్శించి పోలియో చుక్కల పంపిణీని పర్యవేక్షిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 28, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ 8 వార్డు అన్నోజిగూడ బస్తీ దవాఖానాలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పర్యవేక్షించారు. ఆదివారం ఏర్పాటు చేసిన జాతీయ పల్స్ పోలియో సెంటర్‌ను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరు పోలియో మహమ్మారిని తరిమికొట్టానికి పల్స్ పోలియో చుక్కలను వేయించాలని అన్నారు.

ఐదు యేండ్లలోపు పిల్లల తల్లితండ్రులు ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో చుక్కల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకుడు జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, రఘురామ్, సంతోశ్, లక్ష్మణ్ యాదవ్, తిలక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేసు వాపసు తీసుకోవాలంటూ సంస్థ డైరక్టర్‌కు బెదిరింపులు

**జూబ్లీహిల్స్, జూన్ 28, ప్రభాతవార్త :** కేసు వాపసు తీసుకోవాలని లేదంటే రాజీ పడాలని ఒక సంస్థ డైరక్టర్‌పై బెదిరింపులకు పాల్పడుతున్న ముగ్గురిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. గ్రీన్ అండ్ పర్పుల్ బుక్స్ ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో డైరక్టర్‌గా పనిచేసే వెంకట చేతన్ రెడ్డి మజ్జిగ ఒక ఆస్తి మోసం కేసులో బంజారాహిల్స్ ఠాణాలో మూడు నెలల క్రితం మొదటిలో ఫిర్యాదు చేశాడు. కాగా ఈ కేసును వాపసు తీసుకోవాలని, లేదంటే రాజీ కుదుర్చుకోవాలని జెఫ్రీ బేగం, అస్కారీ, అమంత్‌లు గత కొద్ది రోజులుగా వాట్సాప్‌లో బెదిరింపు సందేశాలు పంపడం, ఫోన్ కాల్స్ చేయడం, తప్పుడు కేసులు పెట్టి ఇరికిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. దీంతో బాదితుడు మరోసారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం

**కడ్తాల్ ,జూన్ 28, ప్రభాత వార్త:** నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు అనే నినాదంతో పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ మండల కేంద్రంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్నిప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలియో రహిత భారతదేశమే మన లక్ష్యం. 5 సంవత్స రాల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు మర్చిపోకుండా రెండు పోలియో చుక్కలు వేయించాలి.పిల్లల భవిష్యత్తుకు, నిండు జీవితానికి భరోసా అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ యట గీత నరసింహ, వైస్ చైర్మన్ గుదురు భాస్కర్, సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, జంగిర్ బాబా, మండల



పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నాయకులు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ అంగన్వాడి టీచర్లు తదితరులు

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి



**మేడ్చల్, జూన్ 28, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి పాల్గొని చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో ఓ ప్రమాదకరమైన వ్యాధి అని, అది ఒకసారి వచ్చిందంటే జీవితాంతం అంగవైకల్యంగా బతకాలని అన్నారు.

కానీ పోలియో నివా రణకు రెండు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పుట్టిన పసిపాప నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి, ప్రతి పల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించడం చాలా అవసరమని చెప్పారు. ఎలాంటి అపోహలకు పోకుండా పిల్లల భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

# చుక్కల మందుకు చక్కటి స్పందన

**కొడంగల్,జూన్ 28,ప్రభాతవార్త:** పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కొడంగల్ మున్సిపాలిటీతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది.ఆదివారం కొడంగల్ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలోయో కార్యక్రమంలో మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్,ఎస్సై జీవీ.సత్యనారాయణ 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల నిండు జీవితానికి ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో చుక్కలు విధిగా వేయించాలని అన్నారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మున్సిపల్ కౌన్సిలర్‌లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.అలాగే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు,వైద్యసిబ్బంది చిన్నారులకు



కొడంగల్‌లో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మేన్

పోలియో చుక్కలు వేశారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

**-పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక సర్పంచ్,మండల వైద్యాధికారిణి**

**-దౌల్తాబాద్ మండలంలో 5,667 మందికి వ్యాక్సినేషన్ పూర్తి**

**దౌల్తాబాద్, జూన్ 28,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలీయో కార్యక్రమం అత్యం త ఉత్సాహంగా,విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బి.శ్రీనివాస్ రెడ్డి,మండల వైద్యాధికారిణి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని దౌల్తాబాద్ మండల కేంద్రంలో ప్రారంభించి,5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేశారు.ఈ సంధర్భంగా మండల వైద్యాధికారిణి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని మాట్లాడుతూ...మండల వ్యాప్తంగా 5 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లల మొత్తం 5,904 మంది ఉండగా,అందులో 5,667 మంది పిల్లలకు ఆదివారంరోజు పోలియో చుక్కలు వేయడం పూర్తి చేశామని తెలిపారు.తద్వారా 96 శాతం లక్ష్యాన్ని చేరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు.అందుబాటులో లేని మిగిలిన చిన్నారులకు ఇంటింటి



చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి,వైద్యాధికారిణి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని

సందర్శన ద్వారా సోమవారం పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణంలో సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రఫీ,స్థానిక ఉప సర్పంచ్ వోలిగిరి సావిత్రమ్మ ఆశప్ప,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో జరిగిన పల్స్‌పోలియో

**..ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసిన వైనం**

**..మూడుచింతలపల్లిలో మున్సిపల్ చైర్మన్ జాము రవి ప్రారంభం**

**..కేశవరంలో మేడ్చల్ ఎంఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ప్రారంభం**

**..దేవరయాంజాల్‌లో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ప్రారంభం**



మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ జాము రవి, పాల్గొన్న కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్ నీరజ్‌గౌడ్,వైద్యులు,సిబ్బంది తదితరుల దృశ్యం

**శామీర్‌పేట, జూన్ 28, ప్రభాతవార్త:** శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. ఐదేళ్లలోపు పిల్లలందరికి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పల్స్‌పోలియో కేంద్రాల్లో పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఆదివారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలం (మున్సిపాల్టీ) లోని వివిధ గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమం జరిగింది. అయితే మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ జాము రవి ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో ఆయనతో పాటు కమిషనర్ వెంకటగోపాల్, కౌన్సిలర్ నీరజ్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశ, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మూడుచింతలపల్లి మండలంలోని



దేవరయాంజాల్‌లో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి.పాల్గొన్న తదితరుల దృశ్యం

కేశవరంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో కౌన్సిలర్ బి.మల్లేశ్‌యాదవ్‌తో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కె.భూమేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు ఎం.మల్లేశ్‌యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి యూసుఫ్, స్థానిక దేవాలయ కమిటీ మెంబర్ కె.వెంకటేశ, టి.శ్రీనాథ్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శామీర్‌పేట డివిజన్ మండల పరిధిలోని దేవరయాంజాల్, శివశివానికాలనీ, హకీంపేట్ గ్రామాల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లో



శామీర్‌పేటలో పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య దృశ్యం



కేశవరంలో ఐదేళ్లలోపు పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసిన మేడ్చల్ ఎంఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్,పాల్గొన్న కౌన్సిలర్, నాయకులు, తదితరుల దృశ్యం

జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలియోను నిర్మూలించటానికి ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని ఆయన సూచించారు. దీనిలో ఆయనతో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పలువురు పాల్గొన్నారు. శామీర్‌పేటలోని పల్స్‌పోలియో కేంద్రం వద్ద శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యురాలు ఎం.అనితలాలయ్య పాల్గొని పిల్లలకు పల్స్‌పోలియో చుక్కలు వేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలని, మిగిలిన వారికి కూడ మరుసటి రోజున వేయించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### మద్యం మత్తులో కారుకు ఢీ ..

**జూబ్లీహిల్స్, జూన్ 28, ప్రభాతవార్త:** మద్యం మత్తులో వాహనంలో వేగంగా వచ్చి ఒక విశ్రాంత మహిళ నడుపుతున్న కారును ఢీకొట్టిన యువకుడిపై ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిల్మ్‌నగర్ పోలీసుల కథనం ప్రకారం.. సైనిక్‌పురి ప్రాంతానికి చెందిన విశ్రాంత ఉద్యోగి మనోజ్ఞరెడ్డి జూబ్లీహిల్స్‌లోని అపోలో క్రెడిల్ ఆసుపత్రి వైపు నుంచి తన కారులో వస్తుంది. అదే సమయంలో ఎంజీ ఆస్టర్ కారు(హెచ్‌ఆర్ 98డి 4199) నంబరులో వచ్చిన ఒక యువకుడు వేగంగా వచ్చి ఆమె కారును ఢీకొట్టడంతో ఆమె కారు దెబ్బతింది. కారు నడుపుతున్న వ్యక్తిని ఫిల్మ్‌నగర్ ఠాణాకు తీసుకెళ్లగా అతన్ని గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన అఖిల్(29)గా గుర్తించారు. అతనికి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా రక్తంలో మద్యం మోతాదు శాతం 72 ఎంజీ ఉన్నట్లు తేలింది. దీంతో పోలీసులు అతని వద్ద నుంచి వాహనాన్ని స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### 7న మాదిగల పుణ్యక్షేత్ర శంఖుస్థాపన మహోత్సవం

**సైఫాబాద్, జూన్ 28 ప్రభాతవార్త:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఈదుమూడి గ్రామంలో ఆవిర్భవించి 32 సంవత్సరాలు అయిన సందర్భంగా అక్కడ జులై 7న మాదిగల పుణ్యక్షేత్ర శంఖుస్థాపన మహోత్సవం నిర్వహిస్తున్నామని సమితి నాయకులు తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి జాతీయ అధ్యక్షుడు డా.నంద్రు సరసింహారావుమాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు చిటుపాక ప్రభాకర్‌మాదిగ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర మంత్రి కె.హెచ్.మునియప్ప, తెలంగాణ రాష్ట్ర మంత్రి అండ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఏఐసిసి ఎస్సీ విభాగం చైర్మన్ రాజేంద్రపాల్ గౌతమ్, పార్లమెంట్ సభ్యుడు శశికాంత్ సెంథిల్, గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేష్ మేవాని, రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం తదితరులు పాల్గొంటారని చెప్పారు. 32 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమంలో ఎంతో మంది ప్రాణత్యాగం చేశారని, వారి స్మరించుకుంటూ ఈ పుణ్యక్షేత్రంలో మాదిగల అమర వీరుల స్థూపంకు శంకుస్థాపన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కో ఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి

**జీడిమెట్ల, జూన్ 28, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని చింతల్ 282వ డివిజన్ శ్రీనివాస నగర్ కాలనీ సమీపంలో నిర్వహించిన 48వ ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ స్టేట్ ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ఆదివారం సందర్శించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమైన కార్యక్రమమని అన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ అవగాహనతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

శిబిరంలో నిపుణులైన వైద్యులు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సూచనలు, ఉచిత మందులు అందజేశారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. పృథ్వీరాజ్, ఫలూర్ రెహమాన్, వెంకటేష్ (బిల్లా), జగన్, సాధు యాదవ్, గజ, సింధేష్, మనోజ్, చెన్నమ్మ, నాగమణి, స్వప్న, కమల, సాయిబాబు, 282వ డివిజన్ శ్రీనివాస నగర్ కాలనీవాసులు, టీమ్ బీకేఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### భక్తిప్రపత్తులతో బడాపంజా ఊరేగింపు

**చాంద్రాయణగుట్ట, జూన్ 28, ప్రభాతవార్త :** మొహర్రం పండుగ నేపథ్యంలో బడాపంజా పీర్ల ఊరేగింపు శనివారం రాత్రి సాంప్రదాయ బద్ధంగా జరిగింది. శాలిబండ గడియారం నుండి ప్రారంభమైన ఊరేగింపు నాగులచింత చౌరస్తా, సయ్యద్ అలీ చబుత్ర, అలియాబాద్, శంషీర్‌గంజ్, ఇంజన్‌బౌలి మీదుగా జహనుమా వరకు సాగింది. దారి పొడవున భక్తులు దట్టీలు, పూలు, కొబ్బరి కుడుకలు సమర్పించారు. అలియాబాద్, శక్కర్‌గంజ్, సయ్యద్ అలీచబుత్ర ప్రాంతాల నుండి చిన్నపీర్లు ఊరేగింపుగా వచ్చి బడాపంజాతో కలిసి సామూహిక ఊరేగింపుగా మారాయి. పరిసర ప్రాంతాలలో ప్రత్యేక అంగళ్లు వెలిశాయి. పిల్లలు పెద్దలు, మహిళలు, చిన్నపిల్లలు తమకు అవసరమైన వస్తువులను ఖరీదు చేశారు. పోలీసులు తగిన బందోబస్తును కల్పించారు.



పీర్ల (మొహర్రం) పండుగలో భాగంగా బడా పంజాను ఊరేగిస్తున్న నిర్వాహకులు



న్యూఢిల్లీలో నిర్వహించే లాల్‌దర్వాజా బోనాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

### జూలై 20న దేశ రాజధానిలో లాల్‌దర్వాజా బోనాలు

**చాంద్రాయణగుట్ట, జూన్ 28, ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా న్యూఢిల్లీలో జూలై 20వ తేదీ నుండి మూడు రోజుల పాటు నిర్వహించే చారిత్రక లాల్‌దర్వాజా బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికను జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆ ఆలయ కమిటీతో కలిసి ఆవిష్కరించారు. ఆలయ చైర్మన్ జి.అరవింద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఉత్సవాల గురించి వివరించారు. అందుకు స్పందించిన మంత్రి దేశ రాజధానిలో నిర్వహించే బోనాల ఉత్సవాలను ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహిస్తామన్నారు. అందుకు అవసరమైన సహకారం కమిటీకి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి మాజీ చైర్మన్లు జి.కాశీనాథ్ గౌడ్, కె.వెంకటేష్, ఎ.బద్రినాథ్ గౌడ్, పోసాని సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి పోసాని సతీష్ ముదిరాజ్, కోశాధికారి జి.హరీష్ గౌడ్, కమిటీ ప్రతినిధులు రంగ హరినాథ్ గౌడ్, రంగ శ్రీకాంత్ గౌడ్, ఎ.భరత్ కుమార్, దశరథ్ సప్నేకర్, జి.హరీష్ గౌడ్, జి.మణికంటేష్ గౌడ్, ఎ.యశ్వంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నర్సింహ గౌడ్, దుర్గేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మాదక ద్రవ్యాల మహమ్మారిని నిర్మూలిద్దాం

**బేగంపేట, జూన్ 28,ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించడంలో పౌర సమాజం చేయూత ఎంతో అవసరం అని మల్కాజ్ గిరి కమీషనరేట్ తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ పీ.జీ కళాశాలలో మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు,నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శంకరరాజు మాట్లాడుతూ యువత మత్తుకు బానిసలు అవుతున్నారని,ఎక్కువగా వివిధ రకాల స్నేహాల వల్ల డ్రగ్స్‌కు ఆకర్షితులవుతూ వారి భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసుకుంటున్నారని,ఇది దేశ ఆర్థిక పైన కూడా ప్రభావం పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.చెడు మార్గాలను అనుసరిస్తూ మేధా శక్తిని కోల్పోతున్నారన్నారు.పోలీసులతో పాటు తల్లి దండ్రులు,పౌరసమాజం సహకారం అందించి వారిని చెడు నుంచి సక్రమమైన మార్గంలో పయనింపజేయాలన్నారు.



సర్టిఫికెట్లు ప్రదానం చేసిన మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్ తదితరులు

## స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్

**సరూర్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** స్వీయ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని వెంకటాపూర్ మాజీ సర్పంచ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొర్ర జగన్‌రెడ్డి అన్నారు. బాలాపూర్ మండలంలోని మల్లాపూర్‌లోనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ షొటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవానికి హాజరై విద్యార్థులకు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం ముఖ్యంగా బాలికలు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, గ్రాండ్ మాస్టర్ నరేందర్, మార్షల్ ఆర్ట్స్ శిక్షకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సమస్యలను పరిశీలిస్తున్న బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి

## కొత్త డివిజన్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

**సరూర్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో కొత్తగా ఏర్పడిన నాదర్‌గుల్ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఏఐసిసి విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని అయోధ్యనగర్ కాలనీలో ఆదివారం ఆయన స్థానిక కాలనీవాసులు, సంక్షేమ సంఘం నాయకులతో కలిసి పర్యటించి రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో పాడైన రోడ్లు పునర్నిర్మించడానికి సహకరిస్తామని అన్నారు. సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్ళి కాలనీల్లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సిల్వేరి శ్రీధర్, నాగేశ్వర్‌రావు, సైదోజి, నరేంద్ర, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పివికి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘం నాయకులు

## పివికి బడంగ్‌పేట్ బ్రాహ్మణ సంఘం నివాళి

**సరూర్‌నగర్, జూన్ 28 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నర్సింహారావు 105వ జయంతి సందర్భంగా బడంగ్‌పేట్ నగర బ్రాహ్మణ సేవా సంఘం ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మంగు రాఘవరావు, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, సభ్యులు వేముల రవికుమార్, సిరిపురం నరేందర్, యాదగిరిలతో పాటు పలువురు నెక్లెస్ రోడ్‌లోని పివి ఘాట్‌కు తరలివెళ్ళి అక్కడ పివికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు దిశ దశ చూపిన మహనుభావుడు పివి నర్సింహారావు అని కొనియాడారు.

## ఓటర్ల జాబితా ప్రక్షాళన సమర్ధవంతంగా నిర్వహించాలి

**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పార్థసారథి**



చిక్కడపల్లి సర్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పాత్రలను పంపిణీ చేస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి

**చిక్కడపల్లి, జూన్ 28, ( ప్రభాతవార్త ) :** సమగ్ర ఓటర్ల జాబితా ప్రక్షాళనను సమర్ధరంతంగా నిర్వహించాలి అని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి అన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి డివిజన్ పరిధిలో బిఎల్ ఓ విక్రమ్ తో కలిసి చిక్కడపల్లి స్ట్రీట్ నెంబర్ 10 పరిధిలో ఇంటింటికి తిరిగి పాత్రలను పంపిణి చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. కార్యక్రమంలో బీజేపీ నగర నాయకులు కలకోట అరుణ్, జగదీష్ నాయి, హర్ష, భాస్కర్, సూరి, పార్టీ బూత్ అధ్యక్షులు, శక్తికేంద్రం ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా ప్రక్షాళనను సమర్ధవంతంగా. నిర్వహించాలని అధికారులకు అన్ని విధాలుగా సహకరించేందుకు తమ బూత్ ఏజెంట్లు సహకారం అందిస్తారని పార్థసారథి అన్నారు.



ఆదివారం నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పార్థసారథి తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న దృశ్యం

## నితిన్ నబిన్ పర్యటనతో పార్టీలో మరింత నూతనతేజం

**బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పార్థసారథి**

**చిక్కడపల్లి, జూన్ 28, ( ప్రభాతవార్త ) :** హైదరాబాద్ నగరానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన పార్టీలో మరింత నూతనోతేజం వెల్లివిరుస్తుంది ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి అన్నారు. ఆదివారం నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో పార్థసారథి తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడం , రాబోయే ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేయడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం అని అన్నారు.

# కనక దుర్గ ఆలయంలో వైభవంగా శిఖర ప్రతిష్టాపనోత్సవాలు

**ఉప్పల్, జూన్ 28 ప్రభాతవార్త :** ఉప్పల్ బ్యాంక్ కాలనీలోని శ్రీ కనక దుర్గా ఆలయంలో సింహవాహన, బలిపీఠ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో ఆదివారం వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటి అధ్యక్షుడు ఎస్.వినోద్ కుమార్ ఉపాధ్యక్షుడు జె.రమేష్ గౌడ్, కార్యదర్శి టి.సందీప్ భూషణ్, కోశాధికారి టి. మనోజ్ కుమార్, కార్యనిర్వహక కార్యదర్శి శేఖర్ మోర్, సభ్యులు వి వెంకటేశ్వర్లు కె విజయ్ కుమార్ ఇ



ఉప్పల్ బ్యాంక్ కాలనీలోని శ్రీ కనక దుర్గ ఆలయంలో శిఖర ప్రతిష్టాపన ఉత్సవాలలో పాల్గొన్న ఆలయ కమిటి నేతలు

రాజమణి ఎన్ శ్రీనివాస్, వాలంటీర్లు జి. ప్రదీప్ కుమార్, శ్రీ లత, జ్యోతి, సుజాత, పార్వతి, జ్యోతిర్మయి, కిరణ్మయి, సునీత తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆదివారం ఉదయం గణపతి పూజ, మండప పూజలు, యంత్ర మంత్ర అనుష్టానము, శ్రీ దేవి మహాచండీ యాగము, పంచసూక్త రుద్ర హోమాలు, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఆవాహిత దేవతా పూజలు, ధాన్యాధివాసం, శయ్యాదివాసం, ఫలాదివాసం, పుష్పాదివాసం, ప్రదోశ పూజ, పంచ మహా మంగళ హారతులు, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# చిలుకానగర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**ఉప్పల్, జూన్ 28 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ పరిధిలోని రూ.64.25లక్షల నిధులతో కురుమ మరియు వడ్డెర సంక్షేమ సంఘాల కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్ రెడ్డి కుల సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు సిఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నిధులు తీసుకుని వచ్చారని తెలిపారు.



చిలుకానగర్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డివిజన్ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్, ఆకిటి ఆగంరెడ్డి తదితరులు

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న పరమేశ్వర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ గుంజ రేణుక, చిలుకానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆకిటి ఆగం రెడ్డి, మేడ్చల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు కొంపల్లి బాలరాజ్, మేడ్చల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు టి. రాజేష్ కుమార్, మేడ్చల్ జిల్లా డిసిసి కార్యవర్గ సభ్యుడు గండికోట గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచాల రఘు, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి మహేందర్ ముదిరాజ్, బీసీ సెల్ అధ్యక్షుడు దండుగుల శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మొయినుద్దీన్ (మామ), కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్, జగదీష్, డేవిడ్, రమేష్, రాధాకృష్ణ, రెబల్ భాస్కర్, బి.ఎం.కిరణ్, సత్యం, జంగయ్య, భరత్ , సురేందర్, టీజు, బలరాం, దుగ్గిల రాములు, చంద్రయ్య, కొంద్ర రాములు, పడిగం రామ్ నరసయ్య, ఫ్యూమ్, సిహెచ్ కిరణ్, రహీం, సందీప్, వంశీ, ఉమేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ శాంతికి కళా ప్రక్రియలే సాధనాలు

**చిక్కడపల్లి జూన్ 28 ( ప్రభాతవార్త ) :** తల్లి కన్న బిడ్డను భార్య భర్తను భర్త భార్యను కొడుకు తండ్రిని చంపిన వార్తలు వింటున్నామనీ గతం లో తను న్యాయమూర్తి గా పని చేసిన కాలం కంటే కూడా నేడు మానవీయ విలువలు దిగజారి పోతున్నాయనీ సమైక్య ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు వీటి నివారణకు సామాజిక శాంతి కి కళా ప్రక్రియలు సాధనాలు గా ఉపయోగపడతాయని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా దీక్షి తులు కళా వేదిక పై కళారవిందం సాంస్కృతిక సేవా సంస్థ నిర్వాహణలో ప్రఖ్యాత గాయకుడు త్రినాథ్ రావు కు కళా కర్ణ బిరుదు తో సత్కార సభ విశేషం గా పాల్గొన్న గాయనీగాయకులు సమక్షం లో జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ భవానీ ప్రసాద్ బిరుదు తో త్రినాథ రావు ను సత్కరించి మాట్లాడారు.

అధ్యక్షత వహించిన వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు మాట్లాడుతూ త్రినాథ రావు లేని పాటల కార్యక్రమాలు లేవు అంటే అతిశయోక్తి కాదని ఆయన స్వరం లో మధురం ఉంది అని చెప్పారు ఆయనకి వంశీ దాసరి గ్లోబల్ అవార్డ్ ప్రకటించారు. ప్రముఖ సాంస్కృతిక సంస్థ కిన్నెర రఘురాం, అణు శాస్త్ర వేత్త విశ్వనాథ్ న్యాయవాది



అంతర్జాతీయ గాయకుడు త్రినాథ్‌రావుకు కళా కర్ణ బిరుదుతో సత్కరిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ భవానీ ప్రసాద్

రామ కృష్ణా రావు తదితరులు పాల్గొనగా సంస్థ స్థాపకుడు రామ్ కుమార్ తన నివేదిక లో త్రినాథ రావు గురించి వివ రించారు తొలుత భార్గవీ నాగరాజు రామ్ కుమార్ సాయి పావని రాణి దీక్షితులు వెంకటేష్ రవి శంకర్ తదితరులు పలు పాటలు ఆలపించారు .

# ఉప్పల్‌లో ఘనంగా ఐసిఎఎస్ అఖిల భారత జ్యోతిష్య సదస్సు

**ఉప్పల్, జూన్ 28, ప్రభాతవార్త :** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రలాజికల్ సైన్సెస్ (ఐసిఎఎస్) ఆధ్వర్యంలో అఖిల భారత జ్యోతిష్య సదస్సు ఆదివారం ఉప్పల్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్‌లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమాన్ని పలువురు అతిధులు సాంప్రదాయబద్ధంగా దీప ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ జ్యోతిష్యవేత్త గాయత్రీ వాసుదేవ్ ప్రారంభోపన్యాసం చేస్తూ ఒక వైదిక జ్యోతిష్కుడు సత్యనిష్ఠ, గణిత నైపుణ్యం, నిష్పక్షపాత వైఖరి, సేవాభావం, ఉల్లాస స్వభావం వంటి లక్షణాలను కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఐసిఎఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు నవనీత్ కౌశిక్ మాట్లాడుతూ జన్మ జాతకాలు,లౌకిక జ్యోతిష్యంలో బుధ గ్రహం పాత్రపై విశ్లేషణాత్మకంగా వివరించారు. మరో అతిధి రమేష్ చింతక్ పురాణాల్లోని ఉదాహ రణలతో జాతకాలలో చంద్రుని స్థానం ప్రాముఖ్యత



ఉప్పల్‌లో జరిగిన ఐసిఏఎస్ అఖిల భారత జ్యోతిష్య సదస్సులో పాల్గొన్న ప్రముఖ జ్యోతిష్యవేత్త గాయత్రీ వాసుదేవ్, అధ్యక్షుడు నవనీత్ కౌశిక్, రమేష్ చింతక్ తదితరులు

గురించి వివరించారు. ప్రదీప్ గౌడ మాట్లాడుతూ ద్రేక్కానపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నక్షత్రాలు, గ్రహాలు, భావాలు, యోగాల ఆధారంగా వేద జ్యోతిష్యంలోని పంచవిధ అభ్యసన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా వాస్తు, నాడి జ్యోతిష్యం, సంఖ్యాశాస్త్రం వంటి అంశాలపై పలువురు ప్రముఖులు ప్రసంగించి అవగాహన కల్పించారు. అతిదఙులను స్వాగతిస్తూ ఆంజ నేయులు మాట్లాడుతూ, ప్రామాణిక వేద జ్యోతిష్య సంప్రదాయాన్ని పరిరక్షించడం, భావితరాలకు అందించడం ప్రతి జ్యోతిష్యవేత్త బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయరామ్, వాణి వినోద్, రామ చంద్ర, సూర్యకాంతితో కూడిన నిర్వహణ కమిటీ సదస్సును విజయవంతంగా నిర్వహించింది.

ప్రామాణిక వేద జ్యోతిష్య ప్రచా రం, శాస్త్రీయ అధ్యయనానికి మరింత ఊత మిచ్చేలా ఈ అఖిల భారత జ్యోతిష్య సదస్సు విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది కార్యవర్గ సభ్యులు, చాప్టర్ చైర్‌పర్సన్‌లు, జ్యోతిష్య నిపుణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపకార వేతన పథకం విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగునిస్తుంది

**చిక్కడపల్లి జూన్ 28 ( ప్రభాతవార్త ) :** సేవాభావంతో చేపట్టిన ఉపకార వేతన పథకం అనేక మంది విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగునిస్తుందని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు బస్వరాజ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ విద్యార్థులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో బ్రాహ్మణసేవా సంఘ సేవాసంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో విద్యా ఉపకార వేతన పంపిణి కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న బస్వరాజ్ శ్రీనివాస్ పంపిణి చేసి మాట్లాడుతూ విద్యే సమాజాభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షుడు పొన్నాడ సుందరహ్మణ్య ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని చెప్పారు. సమాజంలోని దాతలు విద్యార్థుల విద్యకు అండగా నిలవాలని కోరారు.చార్టర్డ్ అకౌంటెంట్ ఎన్.ఎ. రావు , నటుడు, మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్, నిర్వాహకులు కె. చంద్రశేఖర్, సూర్యనారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

### ప్రతి ఒకరు తమ వివరాలను అందించాలి...

**డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ**

**గన్‌ఫౌండ్రి,జూన్ 28ప్రభాతవార్త:**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(సర్) చురుకుగా జరుగుతుంది.

ఈనేపథ్యంలో బిఎల్ఓ బూత్‌స్థాయి అధికారులు తెలంగాణ నాన్ గజిటెడ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్‌హుస్సేనీ నివాసాన్ని సందర్శించారు.బూత్‌స్థాయి అధికారులకు ముజీబ్ హుస్సేనీ కుటుంబ సభ్యుల ఓటర్ వివరాలతో కూడిన ధరఖాస్తును అందచేశారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒకరికి ఓటు హక్కు కల్పించేందుకు,ఓటర్ల తప్పులను సరిదిద్దేందుకుగాను ఈ సర్ సర్వే ఎంతో కీలకమైన దన్నారు.ఈ బృహత్తర కార్యక్రమానికి ప్రజలంతాపూర్తి స్థాయిలో బిఎల్ఓ అధికారులకు సహకరించాలన్నారు.సర్వే వచ్చే నెల 25వ కొనసాగుతుందన్నారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

### రాబోయే కాలంలో తెలంగాణ బిజెపికి అధికారం ఖాయం

**గన్‌ఫౌండ్రి,జూన్ 28ప్రభాతవార్త:** రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం చేపట్టడం ఖాయమని తెలంగాణ బిజెపి కార్యవర్గసభ్యులు పెరిక సురేష్ అన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పర్యటన నిమిత్తం నగరానికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్‌నబిన్‌కు ఓబిసి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, బిజెపి నాయకులు ప్రభాకర్‌యాదవ్,వెంకటేష్,రమేష్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

### పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పం

**అఫ్జల్‌గంజ్.జూన్ 28ప్రభాతవార్త:**పార్టీ పట్ముల తమ ఐక్యత,నిబద్దతను చాటి చేప్పేందుకు గాను,ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి జాతీయ అధ్యక్షులు నితిన్ మార్గదర్శకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో తెలంగాణ పర్యటన చేస్తున్నట్లు జాంబాగ్ డివిజన్ బిజెపి జాతీయ అధ్యక్షులు రాకేష్‌జైస్వాల్ అన్నారు.ఈ మేరకు జాంబాగ్ డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నితిన్ నబీన్‌కు స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

### శ్రీనల్లపోచమ్మ,మహంకాళి దేవిల ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కట్ట లింగం..

**కార్వాన్,జూన్29 (ప్రభాతవార్త):** సబ్జిమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు శ్రీనల్లపోచమ్మ దేవి,శ్రీ మాత మహంకాళి దేవి అమ్మవార్ల ఆలయాల 104వ ఉమ్మడి బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా కట్ట లింగం,ప్ర.కార్యదర్శి అల్లె రాంకుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు దొర్తుల శ్రీనివాస్,ప్ర.కార్యదర్శి ఆనందేశి వేణుబాబు, కమిటీ గౌరవ సలహాదారులు కట్ట రాజయ్య,గూడబోయిన శివ రత్నం, కట్ట శివరాజ్,సేనాపతి చంద్రశేఖర్,గాండ్ల నిరంజన్ బాబు, ప్యాట నందకిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# గ్రామీణ బ్యాంకులను విలీనం చేయాలి

**చిక్కడ్‌పల్లి, జూన్ 28 ( ప్రభాతవార్త ) :** గ్రామీణ బ్యాంకుల్లో ఎన్నో సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని అల్ ఇండియా రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం సమావేశానికి ఏపీ టిఆర్ ఆర్ బీఈ అధ్యక్షుడు బి. రవికాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల పదోన్నతులను స్పాన్సర్ బ్యాంకుల్లో అమలవుతున్న విధానంలోనే గ్రామీణ బ్యాంకుల్లోనూ అమలు చేయాలని కోరారు. అలాగే దేశంలోని 28 రాష్ట్రాల్లో ఉన్న గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఒకే జాతీయ గ్రామీణ బ్యాంకును ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి. వేణు రావు, ప్రధాన కార్యదర్శిగా ఆకుల బాపు, కోశాధికారిగా టి. సతీష్ ఎన్నికయ్యారు. సమావేశంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ ప్రతాప్ రెడ్డి పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు. సమావేశంలో అల్ ఇండియా రీజనల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు సి. రాజీవన్ , తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ (హెచ్ఆర్, ఐటీ, బోర్డు) ఎస్. శంకరరావు, ఎన్ఎఫ్ ఆర్ ఆర్ బీఈ అధ్యక్షుడు అశ్వత్, ఉపాధ్యక్షుడు శివకుమార్ బేగ్లూర్, ప్రధాన కార్యదర్శి సమీరన్ మేధి, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పబ్బతినేని వేణు రావు, ఆకుల బాపు పాల్గొన్నారు.



కళాకారులను సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి

## సంగీతం మనుషులను కలిపే మహాశక్తి

**చిక్కడపల్లి, జూన్ 28, ( ప్రభాతవార్త ) :** సంగీతం అనేది మనుషులు వ్యక్తపరిచే గొప్ప భావోద్వేగ మాధ్యమమని, భేదాభిప్రాయాలకు అతీతంగా మనుషులను ఒకే తాటిపైకి తీసుకువచ్చే శక్తి సంగీతానికి ఉందని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. ఆదివారం పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధినేత మురళీమోహన్ రాజు నిర్వహించిన ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సంగీతానికి స్పందించ ని వ్యక్తి ఉండరని, సంగీతం మానవ సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యతో పాటు ఆటలు, పాటలు, కళలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, తల్లిదండ్రులు పిల్లలను సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రోత్సహించాలని సూచించారు. సంగీతం వ్యక్తిత్వ వికాసానికి, మానసిక ప్రశాంతతకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యనమల నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఎ. జయప్రకాష్, పాఠశాల కరస్పాండెంట్ అందే శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ బి. రమేష్‌బాబు, చీదరాల చెన్నయ్య, అమితశ్రీ, శ్రీనివాసులు, శ్రీకర్ రెడ్డి, కృష్ణదాస్, విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనానికి తరలిన నేతలు

**రామంతాపూర్, జూన్ 28 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి అధ్యక్షతన నగరంలోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనానికి రామంతాపూర్ నుంచి పలువురు ఉద్యమకారులు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిటికెల కృష్ణయ్య వంశరాజ్ ఆధ్వర్యంలో రామంతాపూర్ వంశరాజ్



సంక్షేమ సంఘం నేతలు భారీ ఎత్తున తరలివెళ్లి తెలంగాణ ఉద్యమకారులకు తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ ఉద్యమకారుల హక్కులు, గౌరవం మరియు వారికి ఇచ్చిన హామీల అమలు కోసం తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ వంశరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు చిటికెల కృష్ణయ్య, రాసాని బాలస్వామి, ఇరుగజీవ తిరుపతయ్య, పాయసం గోపాల్, చిన్న క్రిష్ణ, పబ్బాల వెంకటయ్య, రాష్ట్ర నాయకుడు నిమ్మల వీరన్న, గడేష్ణ బాలు, వేణుగోపాల్, వెంకటయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### భారతదేశంలో కుటుంబ వ్యవస్థకు విశిష్ట స్థానం

**తెలుగు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు డా. కె. ధర్మారావు**

**చిక్కడపల్లి, జూన్ 28, ( ప్రభాతవార్త):** భారతదేశంలో వివాహ వ్యవస్థ, కుటుంబ వ్యవస్థకు విశిష్ట స్థానం ఉందని తెలుగు సాంస్కృతిక సంఘం అధ్యక్షులు డా. కె. ధర్మారావు అన్నారు. ఆదివారం వైష్ణవి నిలయంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు లక్ష్మీ ్మ సౌమ్య, శ్రీహర్షల అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా డాక్టర్ కే. ధర్మారావు హాజరై ప్రసంగించారు. ఆధ్యాత్మిక విలువలు, సనాతన సంప్రదాయాలు, పరస్పర గౌరవం, కుటుంబ బంధాలపై ఆధారపడిన భారతీయ వివాహ విధానం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంద నిలుస్తుందని వివరించారు. భారతీయ వివాహ, కుటుంబ వ్యవస్థలు మన సంస్కృతికి చిరస్థాయిగా నిలిచే గొప్ప వారసత్వంగా భావించబడుతున్నాయనీ పేర్కొన్నారు.కన్నడ ప్రాంతానికి చెందిన ప్రవాస తెలుగు మహిళ, సివిల్ ఇంజనీర్ అపర్ణ కోటేశ్వరరావు, అమెరికాలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కల్పన శ్రీకల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, తెలుగు వివాహ వ్యవస్థలోని ఆధ్యాత్మికత, కుటుంబ విలువలు ప్రపంచానికి ఆదర్శమని పేర్కొన్నారు. అరుణాచలేశ్వర భక్తులు, ఆధ్యాత్మికవేత్తలు ఓంకార మూర్తి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఓటరుకు న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**చింతకుంట వెంకటేశ్‌యాదవ్**

**కుత్బుల్లాపూర్, జూన్ 28, ప్రభాతవార్త:** ఓటరు జాబితాలోని అవకతవకలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ప్రతిఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూసే బాధ్యత తమదని గణేష్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేశ్‌యాదవ్ అన్నారు. ఆదివారం గణేష్‌నగర్ డివిజన్ పరిధిలో ఇంటింటి ఓటర్ల పరిశీలనలో భాగంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి పర్యటన చేశారు. ఈసందర్భంగా చింతకుంట వెంకటేశ్‌యాదవ్ మాట్లాడుతూ ఓటర్ల ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ ప్రజల్ని అయోమయానికి గురిచేస్తుందని ఆందోళనవ్యక్తం చేశారు. ప్రతిఒక్క అర్హులైన ఓటరు జాబితాలో తమపేరు నమోదు అయ్యిందా? లేదా అనేవిషయాన్ని విధిగా తెలుసుకోవాలని సూచించారు. కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ సూచనల మేరకు ఇంటింటి సర్వేనిర్వహించి 2002ఓటర్ల జాబితాకు, 2025ఓటర్ల జాబితాకు మధ్య వున్న తేడాను గుర్తించి అందుకనుగుణంగా ఓటరు జాబితాకు అనుగుణంగా ప్రతి ఓటరు తమపేరును పరిశీలించుకోవాలని సూచించారు.

### బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్, జూన్ 28, ప్రభాతవార్త:** నిరుపేదలకు ఉచితవైద్యం అందించేందుకు బికెఆర్ ఫౌండేషన్ నిరంతరం శ్రమిస్తుందని కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిశోర్‌రెడ్డి అన్నారు. చింతల్ డివిజన్ శ్రీనివాసనగర్‌లో బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బికెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా నిరుపేదలకు అండగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు ఫలా-ఉర్- రహమాన్, బహదూర్‌పల్లి నాయకులు సాధుయాదవ్, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ నాయకులు పృధ్వి, బిల్లా, చింతల్ మహిళా అధ్యక్షురాలు కమల, నాగమణి, స్వప్నప, సరిత, జగన్, ప్రశాంత్‌రెడ్డిపాల్గొన్నారు.

## వృద్ధులకు అభినందన సత్కార సభ

**చిక్కడపల్లి ,జూన్ 28, ( ప్రభాతవార్త ) :** కుటుంబ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే పెద్దలను గౌరవించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యతని వాకర్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు ఎస్. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాధర్ రెడ్డి హాజరై క్లబ్‌కు చెందిన 60 ఏళ్లు పైబడిన వృద్ధులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి.ఐ.పి నాగభూషణం, పాస్ట్ ఎ.వి.పి సంపత్ రెడ్డి, ఐ.డి.జి లింగ ప్రకాష్, )క్లబ్‌ల అధ్యక్షులు, పూర్వ అధ్యక్షులు, సీనియర్ వాకర్స్, క్లబ్ సభ్యులు, అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జ్యూయెలరీ బాక్స్ మాయంపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, జూన్ 28, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్‌లో ఒక వ్యాపారి ఇంట్లో జువెలరీ బాక్స్ మాయంపై ఠాణాలో కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 10సి గాయత్రిహిల్స్‌లో జీనో ఫార్మాలో ఛీఫ్ ఆపరేటింగ్ అధికారిగా పనిచేస్తున్న రిజువర్మ తన ఇంట్లో పెయింటింగ్ పనుల కోసం ఇద్దరు కార్మికులను నియమించాడు. గత నెల 31న పనిలోకి వచ్చిన కార్మికులు ఇంటికి మొత్తం రంగులు వేశారు. తాజాగా రిజువర్మ భార్య గమనించగా ఇంట్లో పెట్టిన జువెలరీ బాక్స్ మాయమైనట్లు గుర్తించింది. దాదాపు 50 గ్రాముల బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో రంగులు వేయడానికి వచ్చిన శ్రీనివాస్, అబ్దుల్ అమీర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ రిజువర్మ జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పిడుగుపాటుతో 12 మేకలు మృత్యువాత: తీవ్ర ఆవేదనలో రైతు



పిడుగుపడి మృతి చెందిన మేకలు,మేకల వద్ద రోదిస్తున్న యజమాని

**ధారూర్, జూన్ 28, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకున్న ప్రకృతి వైపరీత్యం ఒక పేద రైతు కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. సాయంత్రం సమయంలో వాతావరణం ఒక్కసారిగా మారి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండగా, ఊహించని విధంగా పిడుగు పడటంతో గ్రామానికి చెందిన కంది ఆశయ్యకు చెందిన 12 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మేకలు మేత కోసం వెళ్ళిన సమయంలో ఈ ప్రమాదం జరగడంతో రైతు ఆశయ్య కన్నీరుమున్నీరవుతున్నారు. పశుపోషణే ప్రధాన జీవనాధారంగా బతుకుతున్న తనకు ఈ ఘటన పెద్ద దెబ్బ అని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయానని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం, స్థానిక అధికారులు తక్షణమే స్పందించి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి తనకు తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నారు.

## డబ్బుల కోసం యువతుల బ్లాక్‌మెయిల్

**జూబ్లీహిల్స్, జూన్ 28, ప్రభాతవార్త :** ప్రియుడికి ఫొటోలు పంపుతానని ఒక యువతిని బెదిరించి డబ్బు వసూలుకు పాల్పడుతున్న వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నంబరు 2లోని ఒక హెల్త్ కేర్ కార్యాలయంలో పనిచేసే యువతి(21)ని ఎస్‌కె కైఫ్ అనే యువకుడు గత కొద్ది రోజులుగా బెదిరింపులకు పాల్పడి డబ్బుల వసూలుకు పాల్పడుతున్నాడు. యువతికి సంబంధించిన ఫొటోలు తనవద్ద ఉన్నవని, వాటిని ఆమె బాయ్‌ఫ్రెండ్‌కు పంపుతానంటూ బెదిరించి ఆమె వద్ద నుంచి పలుమార్లు డబ్బులు వసూలు చేశాడు. తాజాగా రెండు రోజుల క్రితం సినీమాక్స్ సమీపంలో డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడటంతో యువతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మరో కేసులో ఉమెన్స్ పీజీ హాస్టల్‌లో ఉంటున్న ఒక యువతి(25)కి కార్మిక్ చౌదరి కరుటూరి(వెంకట్ కామేష్) పేరుతో ఒక వ్యక్తి పరిచయమయ్యాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి యువతికి దగ్గరయ్యాడు. ఆమె పేరుతో సిమ్ కార్డు, బ్యాంకు ఖాతాలు తెరిచి బ్యాంకు నుంచి రూ. 1.60లక్షలు రుణం తీసుకొన్నాడు. ఇప్పుడు ఆమె వ్యక్తిగత ఫొటోలను దగ్గర పెట్టుకొని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. యువతి అతని గురించి విచారించగా గతంలోనూ ఈ తరహా కేసులు ఉన్నట్లు గుర్తించింది. దీంతో ఆమె బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బహిరంగ ప్రదేశంలో పేకాట- ఆరుగురిపై కేసు నమోదు

**బషీరాబాద్, జూన్ 28, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి రహదారి పక్కన బహిరంగ ప్రదేశంలో పేకాడుతున్న ఆరుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ విట్టల్ తెలిపిన

వివరాల ప్రకారం విశ్వాసనీయ సమాచారంతో పేకాడుతున్న ప్రదేశంలో పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో బషీరాబాద్ కు చెందిన షేక్ వాజిద్, జిలాని, రఫీక్, ఎక్బాల్, షంషుద్దీన్,

వాజిద్ అనే ఆరుగురు పేకాడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పకాడుతున్న వారి వద్ద నుండి ఐదువేల తొమ్మిది వందల రూపాయలతో పాటు పేకముక్కలను స్వాధీనం చేసుకొని ఆరుగురిపై కేసు నమోదు

చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యరలాపాలను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, బహిరంగా ప్రదేశాల్లో ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.



పేకాటలో పట్టుబడ్డ నిందితులు



## ఓటరు జాబితా ప్రత్యేక సవరణ పారదర్శకంగా చేపట్టాలి

**ఇబ్రహీంపట్నం, జూన్ 28, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలని ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.ఫై డిమాండ్ చేశారు. ఆదివారం ఇబ్రహీంపట్నంలో ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పోచమోని నిలమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్ ప్రక్రియలో అర్హులైన ఏ ఒక్క ఓటును తొలగించవద్దని, అధికారులు ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని అన్నారు. ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పోచమోని నీలమ్మ.. మాట్లాడుతూ సాంకేతిక, పరిపాలనా కారణాలతో ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి స్తూ ఈ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సీపీఐ మండల కార్యదర్శి కావలి సురేష్ విజ్ఞప్తి చేశారు. మహిళలు, యువత, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల సంక్షేమ పథకాలను ఆలస్యం చేయకుండా స్పష్టమైన కార్యాచరణతో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమావేశంలో ఇబ్రహీంపట్నం ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా అమృత, కార్యదర్శిగా ఎం.డి.సల్మా, సహాయ కార్యదర్శిగా రజిత, ఉపాధ్యక్షురాలు పావని, గౌరవ అధ్యక్షురాలు శారదలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..మహిళల హక్కుల పరిరక్షణ, భద్రత, ఉపాధి, విద్య, ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం ఎన్‌ఎఫ్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో చురుగ్గా పనిచేస్తామని, మహిళలను సంఘటితం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్దవెల్లి గ్రామంలో ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ

..కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు అనుమాగల్ల రమేష్



**కేశంపేట, జూన్ 28, ప్రభాతవార్త :**

ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (సర్) కార్యక్రమంలో భాగంగా కేశంపేట మండల పరిధిని నిర్దవెల్లి గ్రామంలో ఆదివారం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షులు రమేష్ పాల్గొని బిఎల్ఎలు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ ఫారాల పంపిణీ చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు నమోదు ప్రక్రియ ప్రతి పౌరుని బాధ్యత అని, నా ఓటు అనే సందేశాన్ని ఓటు హక్కు ఉన్న ప్రతివినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూలస్తంభమని, ఓటరు జాబితాలో సరైన వివరాలు నమోదైతేనే ఎన్నికల ప్రక్రియ మరింత పారదర్శకంగా సాగుతుందని అన్నారు. యువత, మహిళలు, కొత్త ఓటర్లు ప్రత్యేకంగా ముందుకు వచ్చి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్ధావెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉప సర్పంచ్ అమీర్, జంగయ్య, భీమయ్య, లక్ష్మయ్య మల్లయ్య కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### చౌదరిగూడ డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 28, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ 8 వ వార్డులోని చౌదరిగూడ డాక్టర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నట్లు నిర్వహకులు తెలిపారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంకర్ల రవికుమార్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కె. కమలాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జి. నాగరాజు, సంయుక్త కార్యదర్శులుగా డి. శ్రీనివాస్, ఎ. సంతోశ్ రెడ్డి, కోశాధికారిగా ఎం. శ్రీనివాస్‌రావు, ఉప కోశాధికారిగా బంకి శ్రీధర్ నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ నిర్వహకులు తెలిపారు.



## అనాథ బాలిక జీవితంలో కొత్త వెలుగులు

**తలకొండపల్లి, జూన్28, ప్రభాత వార్త:**

సమాజంలో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని చాటి చెప్పే ఘటన చుకపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలిక పూజాకు గ్రామానికి చెందిన మాకం. శ్రీనివాస్ అనే మనసున్న దాత గత 12 సంవత్సరాల నుండి ఓ తండ్రిగా అండగా నిలిచి పూజాతోపాటు పూజ చెల్లెలు శ్రావణిలను ఉన్నత చదువులు చదివించి నేడు స్వగ్రామంలో పూజ పెద్దమ్మ లక్నమోని. శ్యామలమ్మ ఇంటి వద్ద నిశ్చితార్థ వేడుకను ఘనంగా నిర్వహించారు.

ఖమ్మం జిల్లాకు చెందిన నరేందర్ పూజా వివాహం నిశ్చయమవడంతో స్వగ్రామంలో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దల సమక్షంలో నిశ్చితార్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజాను దత్తత తీసుకున్న మాకం. శ్రీనివాస్, మరియు శ్రీనివాస్ అన్నయ్య వదినలు ఆమె వివాహ బాధ్యతలను పూర్తిగా దగ్గరుండి, తండ్రి స్థానంలో అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా నూతన జంట పూజా–నరేంద్రలు ఉంగరాలు మార్చుకుని పెద్దల ఆశీర్వాదాలు పొందారు. కార్యక్రమానికి హాజరైన గ్రామస్థులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనాథ బాలిక జీవితంలో కొత్త వెలుగులు నింపిన మాకం. శ్రీనివాస్ సేవాభావాన్ని కొనియాడారు.

పూజా భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని, నరేంద్ర–పూజా దాంపత్య జీవితం ఆనందంగా సాగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షి ంచారు. సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి ఓ అనాథ బాలికకు అండగా నిలిచిన మాకం శ్రీనివాస్ సేవాభావం పలువురికి ఆదర్శంగా నిలిచింది. చుకపూర్ గ్రామంలో జరిగిన ఈ నిశ్చితార్థ వేడుక గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నేతలు తతలు పాల్గొన్నారు.

## తరచూ విద్యుత్తు కోతలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**కోట్‌పల్లి, జూన్ 28,ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు అయా గ్రామాలలో ప్రతి రోజు గంటల కొద్దీ విద్యుత్తు సరఫరా నిలిపివేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని కోట్‌పల్లి బీజెపి సీనియర్ నాయకులు పతాంగెపాండు హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ విద్యుత్తు శాఖ అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండా చెట్ల కొమ్మల తొలగింపు పేరుతో తరచూ విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తుండటంతో విద్యార్థులు, రైతు లు, వ్యాపారులు సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయంపై విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మండలంలో నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై అనవసర విద్యుత్తు కోతలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. లేని పక్షంలో సమస్యను ఇదే విధంగా నిర్లక్ష్యం చేస్తే ప్రజలతో కలిసి స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్‌ను ముట్టడి చేసి ధర్నా నిర్వహించాల్సి న పరిస్థితి ఏర్పాడుతుందని అయన హెచ్చరించారు.

### ఇబ్రహీంపట్నం ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, జూన్ 28, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎలక్ట్రీషియన్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ఎలక్ట్రీషియన్లు, కాంట్రాక్టర్ల సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడిగా వనం రమేష్, ఉపాధ్యక్షులుగా రావుల కృష్ణ, ఖాదర్ మొహిద్దిన్, ప్రధాన కార్యదర్శిగా యాదారం శివకుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. వీరితో పాటు కమిటీ గౌరవ కార్యవర్గ సభ్యులుగా మరో పది మందిని ఎన్నుకున్నారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. ఎలక్ట్రీషియన్లు, కాంట్రాక్టర్ల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. పరస్పర సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 100 మందికి పైగా ఎలక్ట్రీషియన్లు, కాంట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## మోడల్ స్కూల్‌లో ఆరు నుంచి ఇంటర్ వరకు దరఖాస్తుల స్వీకరణ

..ప్రిన్సిపాల్ గాయత్రి

**పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో ఆరవ తరగతి నుంచి ఇంటర్ మొదటి సంవత్సరము ప్రవేశం కోరకువిద్యార్థుల నుంచి దరఖాస్తులు (స్పాట్ అడ్మిషన్లు ) స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్‌లో యంపిసి. బైపిసి, సీఈసి, ఏఈసి గ్రూపులు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినీయోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

-సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య



మాట్లాడుతున్న సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు

**కొడంగల్, జూన్ 28, ప్రభాతవార్త:**

కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిని 220 పడకల ఆసుపత్రిగా నిర్మించినా పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య అన్నారు. ఆదివారం కొడంగల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక వసతులు లేక ఈ ప్రాంత ప్రజలకు ప్రజా వైద్యం అందకుండా పోతుం దని, అత్యవసర పరిస్థితి వస్తే దూర ప్రాంతాలకు పోవాల్సి న దుస్థితి ఏర్పడిం దన్నారు. నియోజకవర్గ కేంద్రం, మండలాల గ్రామాల ప్రజలకు అనేక సంవత్సరాల నుండి ఈ ప్రభుత్వ ఆసుపత్రి ప్రథమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది తప్ప పేదలకు వైద్యం అందం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందకవందల మంది రోగులు తాండూర్, మహబుబ్‌నగర్, హైద్రాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్ళి ప్రైవేటు ఆసుపత్రుల ను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఇతర క్రపాంతాలకు వెళ్ళి ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే పరిస్థితి ఉందన్నారు. అనేక దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలు వైద్యానికి నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈప్రాంత నుండి ఎన్నిక కావడంతో వైద్యం అందుతుందని ఆశించిన ప్రజలకు నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెటనే ఆసుపత్రిలో అన్ని రోగాలకు సౌకర్యాలు కల్పించి ఈ ప్రాంతానికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, రాములమ్మ, అనంతప్ప, పకీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అప్పారెడ్డిపల్లిలో ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్




**మాడ్గుల, జూన్ 28 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు సహాయం అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్రంలోనే తొలి ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు గోవిందు శ్రీధర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా నింపేందుకు ఓటర్లకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీల పరంగా ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను మొదటిసారిగా బీఆర్ఎస్ ప్రారంభించిందని, ఆ తొలి కేంద్రాన్ని అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడం విశేషమన్నారు. హెల్ప్‌డెస్క్‌లో ఓటర్లకు ఫారాలను పేపర్‌పై నింపించడమే కాకుండా, ఆన్‌లైన్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాల నమోదు చేపడుతున్నామని వివరించారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏల సహకారంతో వెంటనే ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఏలు పల్లేటి నర్సింహా, పల్లేటి వరుణ్, పార్టీ నాయకులు పులికంటి మల్లేష్, శ్రీశైలం, సైదులు, దోణాదుల నర్సింహా, పల్లేటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు గల్లంతు అయితే నాయకులకే నష్టం

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 28, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి పర్యవేక్షించి ఓట్లు గల్లంతు కాకుండా అప్రమత్తంగా ఉండాలని డిసిసి అధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. పోచారం డివిజన్ 8 నారపల్లిలో ఆదివారం ప్రత్యేక ఓటరు సవరణపై కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని బూత్‌ల వారిగా కాంగ్రెస్ కార్యకర్తలు బిఎల్‌ఓలు, బిఎల్ఎలతో కలిసి పర్యవేక్షించాలని కోరారు. కాంగ్రెస్ ఓట్లను సర్ కార్యక్రమంతో తొలగించాలని చూస్తే ఎక్కడి క్కడే ప్రశించి అడ్డుకోవాలని సూచించారు. కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటేనే ఓట్లు గల్లంతు కావని అన్నారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు సర్ కార్యక్రమమే భవిష్యత్తుయని అన్నారు. మీ రాజకీయ భవిష్యత్తు పదిలంగా ఉండాలంటే ఓట్లు గల్లంతు కాకుండా చూడాల్సి న బాధ్యత తమ పైననే ఉందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకేళ్తుతూనే సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని అన్నారు. పోచారం డివిజన్‌లో 48 బూత్‌లున్నాయని బూత్‌కు పది మంది చురుకైన కార్యకర్తలను ఎంపిక చేయడం ద్వారా సర్‌ను పర్యవేక్షించే బాధ్యత అప్పగించనున్నట్లు తెలిపారు. సమావేశనంతరం డిసిసి అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ నారపల్లిలో పర్యటించి సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పోచారం డివిజన్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు వేముల మహేశ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్రె రాజేశ్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవి, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి, కె. వినోద్, వంగేటి ప్రభాకర్ రెడ్డి, పాలడుగు అమరేందర్‌రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి. ఏర్ర రాజు, మెట్టు గణేశ్ యాదవ్, పల్లె బాబురావు, సిద్దగోని నర్సింహులు గౌడ్, పంగ అయోధ్య, నక్క నర్సింహా, డి. అంజన్ గౌడ్, కట్ట ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నారపల్లిలో సర్ కార్యక్రమంలో భాగంగా కాలనీల్లో పర్యటించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్ తదితరులు.



ఓటర్ జాబితా సవరణను పరిశీలిస్తున్న కరణం పురుషొత్తంరావు

## అర్హత కలిగిన ఓటర్ పేరు జాబితాలో ఉండాలి

..నియోజకవర్గ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు

**పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త:** అర్హత కలిగిన ప్రతి ఓటర్ పేరు ఓటర్ జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ కరణం పురుషోత్తంరావు అన్నారు. ఆదివారం పెద్దేముల్ మండలం జనగాంలో సర్ ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడురుద్రారం పి.మహిపాల్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం పురుషోత్తంరావు మాట్లాడుతూ కొత్త ఓటర్ల నమోదు, వివరాలు, సవరణ, మార్పులు, చేర్పులు పారదర్శకంగా నిర్వహించేలా బిఎల్ఓలు, బిఎల్ఏలు సమన్వయంతో కృషిచేయాలని, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి అందరు పాల్గొనాలని అన్నారు. తాండూరు ఎమ్మెల్యే బి.మనోహర్‌రెడ్డి ఆదేశాల మేరకు గుర్తింపు కార్డులను మండల పార్టీ అధ్యక్షుడి ద్వారా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 2022 ఓటర్ లిస్టులో తల్లి, తండ్రుల పేర్లు లేకున్న ఓటర్ సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలని సూచించారు. పార్టీ సర్పంచ్‌లు, సమన్వయ కర్తలు, నాయకులు అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, ఉపసర్పంచ్ అనురాధ, కోటపల్లి మార్కెట్ కమిటి వైస్‌చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, సీనియర్ నాయకులు , మాజీ యంపిటిసి కొమ్ము గోపాల్‌రెడ్డి, నాయకులు మైఫూస్, హర్షవర్ధన్‌రెడ్డి, బిఎల్ఓ జయమ్మ, బిఎల్‌లు శివకుమార్, మల్లేశం, వార్డు మెంబర్లు నర్సిములు, అనంతయ్య, సి.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనలను బోధించేందుకు ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

..ప్రిన్సిపాల్ గాయత్రి

**పెద్దేముల్, జూన్ 28, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గొటపల్లి మాడల్ స్కూల్‌లో 9వ తరగతి నుంచి ఇంటర్ తరగతులకు గంటల ప్రాతిపదికన పిజిక్స్, తెలుగు, విద్యాభోధనలు భోదించేందుకు ఉపాధ్యాయుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు సంబందిత జిరాక్స్ కాపిలను ఈ నెల 29వ తేది సాయంత్రం 4 గంటల వరకు పాఠశాల కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.

## కెసిఆర్ పాలనలో ఉద్యమకారులకు మోసం

-తెలంగాణా ఉద్యమకారుల ఫోరం అధ్వర్యంలో

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కొడంగల్, జూన్ 28 ,ప్రభాతవార్త:**

తెలంగాణా ఉద్యమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులను కేసీఆర్ వెంట తిప్పుకొని మోసం చేశారని తెలంగాణా ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఉద్యమకారులు కొడంగల్‌కు చేరుకొని అంబేద్కర్ చౌరస్తాలో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు కేకే కమిటీని వేశారని గుర్తు చేశారు. అందుకోసం వివిధ జిల్లాల నుంచి వచ్చి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నామని అన్నారు. ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మెన్ నందారం ప్రశాంత్ మాట్లాడుతూ ఉద్యమకారులను మోసం చేసిన కేసీఆర్ ఇకముందు ముఖ్యమంత్రి కాలేదని అన్నారు. కుటుంబంలో అందరికి పదవులు ఇచ్చి ఉద్యమకారులను పట్టించుకోలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఉద్యమకారుల సమస్యలను తీసుకొని వెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో మాట్లాడుతున్న తెలంగాణా ఉద్యమకారుల ఫోరం రాష్ట్రష అధ్యక్షులు శ్రీనివాస్



కొడంగల్‌లో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న తెలంగాణా ఉద్యమకారులు

## ఈ కెవైసిచేయించుకోవాలి

**జిల్లేడు చౌదరి గూడెం, జూన్ 28, ప్రభాతవార్త :** జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో గల ఇండియన్ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని గ్యాస్ ఏజెన్సీ మంగులాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ వినియోగదారులు కేంద్ర ప్రభుత్వ సూచనలు మేరకు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవలసి ఉంటుందని పేర్కొన్నారు. గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కార్యాలయం వద్ద కాని గ్యాస్ సప్లై ఏజెన్సీల వద్ద కాని ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన కోరారు. గ్రామాలలోని సర్పంచులు ప్రజాప్రతినిధులు సహకరించి ప్రతి ఒక్కరితో ఈ కేవైసీ చేయించాలని ఆయన పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి గడ్డమీద గంగారం సర్పంచ్, వార్డు సభ్యుల చేరిక

**ధారూర్, జూన్ 28, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గడ్డమీద గంగారం సర్పంచ్ బంటు లక్ష్మీ ్మ, 1వ వార్డు సభ్యురాలు పద్మమ్మ, 2వ వార్డు సభ్యురాలు పట్నం సంగీత, 5వ వార్డు సభ్యుడు డీ. లక్ష్మయ్య, 7వ వార్డు సభ్యురాలు స్వరూప, 8వ వార్డు సభ్యుడు కుర్వ శ్రీకాంత్ తదితరులతో పాటు నర్సమ్మ, యాదయ్య సుమారు 30 మంది ముఖ్య కార్యకర్తలు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారికి కేటీఆర్ సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీలో చేరిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం గ్రామాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.